
హస్మత్‌పేట చౌరస్తాలో కార్యక్రమంలో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు


దుండిగల్ మున్సిపాలిటీ మహేశ్వరంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ


కుత్బుల్లాపూర్ : అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి


కూకట్‌పల్లి : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, నరసింహ యాదవ్, సతీశ్ గౌడ్, శ్రీనివాసరావు, సబియా బేగం శిరీష, మాజీ కార్పొరేటర్లు శ్రవణ్ కుమార్, బాబురావు దళిత ఐక్యవేదిక నాయకులు


ఆల్విన్ కాలనీ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీశ్ రావు

బాలానగర్ : అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. సోమవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్పేట చౌరస్తాలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బేగంపేట ఏసీపీ మురళీకృష్ణ, బోయిన్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి, నరేందర్ గౌడ్, మక్కల నర్సింగ్ సయ్యద్ అజాజ్, ఇర్ఫాన్, బుర్రి యాదగిరి, కుమ్మరి రాజు స్థానికులు పాల్గొన్నారు.

**బాలానగర్ లో..** బాలానగర్ డివిజన్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రచార్యతో కలిసి ఫిరోజ్ గూడ, బాలానగర్ ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**ఫతేనగర్ లో..** ఫతేనగర్, భగత్‌సింగ్ పార్క్ ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకలకు కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ టీపీసీసీ ప్రొటోకాల్ సెక్రెటరీ సూరజ్ తివారి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**ఫిరోజ్‌గూడలో..** ఫిరోజ్‌గూడలో కాంగ్రెస్ ఏ – బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**కూకట్‌పల్లి డిపోలో..** కూకట్‌పల్లి డిపోలో అంబేద్కర్ జయంతి సందర్భంగా డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత ఎంఎస్ రాజేశ్వరి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలయ్య, శ్రీనివాస్, సురేందర్, స్వామి, సత్యకుమార్, శోభ, సుమతి, ప్రభావతి పాల్గొన్నారు.

### భావి తరాలకు ఆదర్శప్రాయుడు

కేపీహెచ్‌బీ కాలనీ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా దయార్‌గూడ, కూకట్‌పల్లి వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్ రెడ్డి, నరసింహ యాదవ్, సతీశ్‌గౌడ్ , మందాడి శ్రీనివాసరావు, సబిహాబేగం, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, శ్రవణ్ కుమార్, గౌసుద్దీన్, దళిత ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

దుండిగల్ : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో సోమవారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లతో పాటు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల పరిధిలోని పలు ప్రాంతాలలో జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలు/ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సూరారం తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొనగా, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మహేశ్వరంలో జరిగిన జయంతి వేడుకల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ శంభీపూర్ రాజు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : అంబేద్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని సోమవారం కుత్బుల్లాపూర్ వ్యాప్తంగా అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలదండలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. రాజకీయ పార్టీ లు, కుల సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి బైక్ ర్యాలీ చేపట్టారు.


కూకట్‌పల్లి డిపోలో ..


జగద్గిరిగుట్ట : రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లో..


ఫిరోజ్‌గూడలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నరేంద్రచార్య


బాచుపల్లి రాజీవ్‌గాంధీ నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు కాసాని వీరేందర్ ముదిరాజ్, సతీశ్


శ్రీవివేకానంద నగర్ వార్డ్ ఆఫీస్‌లో ఎస్సీ సెల్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అల్లాపూర్ కార్పొరేటర్ సబీహబేగం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు లింగాల ఐలయ్య, వీరారెడ్డి, నాగుల సత్యం, నరసింహ మాస్టర్, సూర్యప్రకాశ్, పి.శివ, యేసురత్నం, కృష్ణ, సతీశ్, తడెం కృష్ణ, జీవరత్నం,యాది పాల్గొన్నారు.

- అల్లాపూర్

## ‘ప్రమాదం జరిగితే..సమాచారమివ్వాలి’



కుత్బుల్లాపూర్ : అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక శాఖకు సమాచారమివ్వాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సూచించారు. ప్రజలు బాధితులకు సహకారం అందించాలన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ వి.శేఖర్ రెడ్డి, ఫైర్ శాఖ సిబ్బంది డి.కరుణాకర్, డి. వీరోజీ, వి.కృష్ణ, డి.సాయి చరణ్ పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ కాలనీ : అగ్ని ప్రమాదాలు నివారించాలంటే..ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను ఎమ్మెల్యే కృష్ణారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ జగన్మోహన్, లచ్చిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి దినోత్సవం సందర్భంగా..
## సైక్లోథాన్ - 2 కే పేరిట సైకిల్ ర్యాలీ




దుండిగల్ : భూమి దినోత్సవం సందర్భంగా బాచుపల్లిలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో సైక్లోథాన్ – 2 కే పేరిట సైకిల్ ర్యాలీ నిర్వహించారు. స్కూల్ చైర్మన్ మల్కా కొమరయ్య, మల్కా పల్లవి, డైరెక్టర్ సుశీల్‌కుమార్ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు సైక్లింగ్ చేశారు. ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ కబడ్డీ ఆటగాడు ప్రేమ్ రాజ్ విచ్చేశారు. సైకిల్ హబ్, సైకిల్ వరల్డ్ యజమానులు సురేశ్, కామేశ్వరి, తాన్షి హాస్పిటాలిటీ సర్వీసెస్ యజమాని విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ అనురాధ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 14 : కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్‌లో హోప్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పాదచారులకు తాగునీళ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు తుమ్మల మోహన్ కుమార్, వలవల నాయుడు, తోలేటి బాలాజీ, మెండ వెంకట్, వాసు, శివ చౌదరి, వర్థినేని వెంకట్ పాల్గొన్నారు

## దొంగల స్వైర విహారం

దుండిగల్ : దుండిగల్ పీఎస్ పరిధిలో ఆదివారం రాత్రి దొంగలు స్వైర విహారం చేశారు. ఓ చోట ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు,వెండి ఆభరణాలను అపహరించగా, మరోచోట ఇంటి ఎదుట కట్టేసిన మూడు ఆవులతో పాటు గేదెను ఎత్తుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి,బహదూర్ పల్లిలోని రామాలయం టెంపుల్ సమీపంలో నివాసముంటున్న శ్రీకాంత్ ప్రైవేట్ ఉద్యోగి. 13వ తేదీన (ఆదివారం)ఉదయం ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి అత్తగారింటికి వెళ్లాడు. సోమవారం ఉదయం వచ్చేసరికి ప్రధాన ద్వారం తలుపు తాళాలు పగలగొట్టి ఉండడంతో ఆందోళనకు గురైన శ్రీకాంత్ లోపలికి వెళ్లి చూడగా బీరువాలో దాచిన 3 బంగారు రింగులు,7 తులాల వెండి పట్టగొలుసులు, సెల్‌ఫోన్, కొంత నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో ఉన్నది.

**బౌరంపేటలో..**

దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటకు చెందిన రైతు పరిష యాదగిరి ఆదివారం రాత్రి తన ఇంటి ఎదుట మూడు ఆవులు, బర్రెను కట్టేసి పడుకున్నాడు. తెల్లవారుజామున నిద్ర లేచి చూసేవరకు ఆవులతో పాటు బర్రె కనిపించలేదు. గుర్తు తెలియని దుండగుడు అపహరించినట్లు గుర్తించిన రైతు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కొంపల్లిలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న శ్రీశైలం గౌడ్ తదితరులు


హైదర్‌నగర్ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఎన్. శ్రీనివాసరావు


అంబేద్కర్ జయంతి వేడుకల్లో ..



దూలపల్లిలో..


జగద్గిరిగుట్ట : అంబేద్కర్ జయంతి వేడుకల్లో కేక్ కట్ చేయిస్తున్న నాయకులు


మూసాపేట : జనతా నగర్, భవాని నగర్, పంచశీల పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్


శేరిలింగంపల్లి : నానక్‌రామ్ గూడ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గచ్చిబౌలి డివిజన్ నాయకులు కొండా రవి గౌడ్


కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జాయింట్ కమిషనర్ శంకర్, ఏఎంసీ శ్రీకాంత్ రెడ్డి, ఈఈ శ్రీనివాస్


వివేకానంద నగర్ డివిజన్‌లో ..


కేపీహెచ్‌బీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు, పెద్దిరాజు కోదండరామయ్య


జేఎన్టీయూహెచ్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఎస్సీ, ఎస్టీ సెల్ కో – ఆర్డినేటర్ మాధవీలత